"తుమ్‌కితినిఖూబ్‌సూరత్‌హో..
యే మేరే దిల్‌సే పూఛో.......
ఇన్ ధడకనోంసే పూఛో......

పాట వినిపించిన వేపు యాదాలాపంగా కళ్ళెత్తి చూసింది. అప్పుడే లోకల్ ట్రెయిన్ దిగిన అఖిల.

బుకింగ్ విండోలోనుంచి రెండు కళ్ళు తననే చూస్తున్నాయి. నెల రోజుల నుంచి గమనిస్తుంది- తను లోకల్ ట్రయిన్ దిగటం- బుకింగ్ విండో నుంచి- ఈ పాట వినపడటం- తను చూడగానే పాట ఆపేసి- తననే చూడటం- ఇది రోజూ జరిగే కార్యక్రమం. ఆ పాట విన్నప్పుడల్లా-మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుంది.

అతడి వంక ఒకసారి చూసి- చిన్నగా నవ్వుకుంటూ- ప్లాట్‌ఫాం దాటింది అఖిల

ఆ స్టేషన్ చాల నిశ్శబ్దంగా ఉంటుంది అప్పుడప్పుడు- అరగంటకొకసారి వచ్చే లోకల్ ట్రెయిన్స్-ఇద్దరో ముగ్గురో పాసింజర్స్ ఎక్కటమో, దిగటమో జరుగుతుంది చుట్టు ప్రక్కల పెద్ద పెద్ద పచ్చని వృక్షాలు, ఎత్తైన కొండల మధ్య నుంచి రైలుదారి- పక్షుల అరుపులతో- చాల హాయిగా ఉంటుంది ఆ ప్రదేశం. ప్లాట్‌ఫాం అంతా ఖాళీగానే ఉంటుంది. అక్కడక్కడా- అప్పుడప్పుడు- ఏ బిచ్చకాడో- లేదా కూరల కూరగాయ బుట్టలు పట్టుకుని లోకల్ ట్రయిన్ కోసం ఎదురు చూసే వాళ్ళో సిమెంట్ బెంచి మీద కూర్చుని ఉంటారు.

ఆ స్టేషన్‌లో క్రమం తప్పకుండా- దిగే వ్యక్తి అఖిల.

ఆ స్టేషన్‌కి దగ్గరలో ఇళ్ళు లేవు. చుట్టు ప్రక్కలంతా పొలాలు. ఆ స్టేషన్లో దిగి- ఒక నలభై నిముషాలు నడుస్తే కాని- ఇళ్ళు, స్కూల్స్ కనిపిస్తాయి. ఆ ట్రెయిన్ అక్కడ ఆగేది- పొలాల్లో కూరలు పండించి, మార్కెట్లోకి దిగుమతి చేయటానికి- రాకపోకలకి అనువుగా- ఆ కష్ట జీవులకోసమే.

బుకింగ్ విండో ఎదురుగా- ఒక బోరింగ్ పంపు, పంపుకి వెనుకగా- ఒక పెద్ద వేపచెట్టు. ఆ ప్లాట్‌ఫాం మీద

తుమ్ కిత్నీ ఖూబ్ సూరత్ హో

పి. ఇందిరాదేవి

నిలబడిన పాసింజెర్స్‌కి- ఆ వేప చెట్టు చల్లదనమే వేడి తగలకుండా కాపాడేది.

అఖిల నలభై నిముషాలు రానూ పోనూ నడవాలి కాబట్టి- తిరిగి లోకల్ ట్రైన్‌లో వెళ్ళే సమయానికి- ట్రైన్ చాలసార్లు మిస్ అయ్యేది. అఖిల నడచి వచ్చేటప్పటికి- అరగంట దాటి పోతుంది. మళ్ళీ ట్రైన్‌కోసం, వేచి ఉండాల్సి వస్తుంది. ఆ వేపచెట్టు దగ్గరే నిలబడి నుదుటికి పట్టిన చెమటని కర్చీప్‌లో ఒత్తుకుంటూ చుట్టు ప్రక్కల చూస్తూ నిలబడుతుంది.

ఆ స్టేషన్‌లో- ఎన్నో సం.లుగా ట్రెయిన్ ఎక్కటం, దిగటం మామూలే- కాని నెల రోజులుగా- 'తుమ్ కితిని ఖూబ్ సూరత్ హో' పాట వినిపించటం తను అటువేపు చూడటం జరుగుతుంది. రోజూ స్టేషన్‌లో దిగేటప్పుడు ఆ పాట వినవచ్చే వేపు చూడటం. తను చూడగానే- తన పాటకి రెస్పాన్స్ వచ్చినట్లుగా చూసి- పనిలో నిమగ్నమయ్యేవాడు.

* * * *

స్టేషన్ దిగిన ఆమెకు- ఆ రోజు ఏదో లోటుగా ఉంది. కారణం ఎప్పుడూ వినిపించే పాట ఆ రోజు వినిపించకపోవటం. కుతూహలంగా- బుకింగ్ విండో వేపు చూసింది. అక్కడ అంతకు ముందు కనిపించే వ్యక్తి కాక- కొత్త మొహం. ఆమెకి నిరుత్సాహం కలిగింది. ఎన్నడూ లేనిది బుకింగ్ విండోవేపు వెళ్ళి- ఆ కొత్త వ్యక్తిని- పాత వ్యక్తి గురించి అడిగింది.

"నేను ఈ రోజే డ్యూటీలో జాయిన్ అయ్యాను మేడమ్. నాకు..." అతడి మాటలు ఆమెకు నిరుత్సాహం కలిగించింది. ఏదో శక్తి పోయినట్లుగా ఉంది. చాల చిత్రం. మనని అనుక్షణం గమనిస్తున్న వ్యక్తుల్ని లెక్క చేయనట్లుగా ఉంటాము. ఆ వ్యక్తే మనకు కనపడక పోతే- మనం ఎదురు చూస్తుంటాము. అదే జరిగింది అఖిల విషయంలో- ఆమె అన్యమనస్కంగా వెళుతుంది, వస్తుంది. కొద్ది రోజులు ఇలానే గడిచాయి. పిచ్చి పట్టినట్లుగా ఉంది. ఏ పనిచేయబుద్ధి కావటం లేదు. ప్రతిరోజూ బుకింగ్ విండోవేపు చూసే ఆమెని- క్రొత్తగా డ్యూటీలో జాయిన్ అయిన వ్యక్తి గమనించాడు. ఎవరికోసమో వెతుకుతున్నట్లుగా- ఆ కిటికీ వేపు చూడటం దిగులుగా ఉన్న ఆమె కళ్ళు రెండు మూడు సార్లు- ఇంతకు ముందు డ్యూటీలో ఉన్న వ్యక్తి గురించి అడగటం 'ప్రేమికురాలు కాబోలు' అనుకున్నాడు.

* * * * * *

"తుమ్ కితిని ఖూబ్ సూరత్ హో:" అప్పుడే ఆగబోతున్న ట్రెయిన్‌లో నుంచి దూకింది అఖిల ఆ కంఠ స్వరం విని సరిగ్గా ఆ ట్రెయిన్- బుకింగ్ విండోకి సమీపంలోనే ఆగుతుంది. ఆమె కళ్ళు ఆత్రంగా విండో వేపు చూసాయి. అతడే- అతడే తననే చూస్తున్నాడు పాట ఆపేసి- అతడిని చేరి మాట్లాడాలన్న ఆతురుత- ఇద్దరు, ముగ్గురు పాసింజర్లు- ఆమెకీ- అతడికి మధ్యలో అడ్డంగా వచ్చారు. ఒకరిని ఒకరు చూసుకోలేనట్లుగా-ఎవరో టికెట్స్ కోసం వచ్చారు. ఈ హడావిడి అయ్యేంత వరకు ఆమె అలా నిలబడింది. రైలు కూత వేస్తూ వెళ్ళిపోయింది. మళ్ళీ ఎప్పటిలా నిశ్శబ్దమే.

"ఖూబ్ సూరత్" అన్నాడు అతడు విండోలోపలి నుంచి.

"ఇన్నాళ్ళు ఎక్కడికి వెళ్ళారు?" ఉద్వేగాన్ని అణచుకుంటూ అడిగింది.

అతడు ఆశ్చర్యపోయాడు ఆమె అలా మాట్లాడటం.

"ఏం ఎదురు చూసారా?" నవ్వుతూ అడిగాడు.

"మీ కోసం కాదు- మీరు పాడే పాటకోసం" చెప్పింది.

"అంత బాగుందా?"

"ఊఁ! చెప్పింది."

"నన్ను మీరు గుర్తుపట్టలేదా?" అడిగాడు.

ఆశ్చర్యంగా అతడి వంక చూసింది.

"మీరు గుర్తు పట్టలేదని మీ ప్రశ్నార్థకమైన చూపులే చెపుతున్నాయి" అంటూ నవ్వాడు.

"అవును గుర్తు రావటం లేదు" ఆలోచనగా చెప్పింది.

"సాయంత్రం మీరు తిరిగి వెళ్ళే సమయం వరకు నేను ఇక్కడే ఉంటాను అనుకుంటూ'.

"ఓ.కే. సాయంత్రం తెలుసుకుం టాను." చెప్పి ఆ ప్లాట్ ఫాం దాటి రోడ్డు మీద నడకసాగించింది. అతడు డోర్ దగ్గరకు వచ్చి- ఆమె వెళుతున్న వేపు- కనపడేవరకు నవ్వుతూ చూస్తూ [illegible] అయ్యే వరకు చూసి-

"తుమ్ కితిని ఖూబ్ సూర త్ హో..." అంటూ హమ్ చేస్తూ- చేసే పని ఏమి లేకపోవటంతో వేప చెట్టు వంక చూడసాగాడు. ఆ స్టేష న్ లో అతడికి పని చాల తక్కు వగా ఉంటుంది. వచ్చేపోయే ట్రైన్స్- అవి బయలుదేరే ముందు- అటువైపు స్టేషన్స్, ఇటువేపు స్టేషన్స్ నుంచి



కాబట్టి- ఈ లోపుగా మీరు గుర్తు తెచ్చు కోండి. ఇంకా గుర్తు రాకపోతే నేనే గుర్తు చేస్తాను" చెప్పాడు.

"ఇప్పుడు మీరు చెప్పకపోతే- నేను చేసే పనిలో శ్రద్ధ తగ్గి- మిగిలించే ఆలోచించవలసి వస్తుంది" అంది.

"అంత చింపుకోవలసిన పనిలే దుగాని- సాయంత్రం వరకు వేచి చూడండి" చెప్పాడు.

అతడు చెప్పాడని వెళ్ళిపోయింది. పేరన్నా అడుగి దామనుకుంది. అభి మానం అడ్డొచ్చి- సాయంత్రం లోపుగా పేరన్నా గుర్తుకురాకపోతుందా? అను కుని- వాచి చూసుకుంటూ 'బాప్ రే చాలా టైమ్ అయ్యింది ఇంకా నడవాలి

వస్తే పోతే కాస్త బండి ఆగినప్పుడు- టిక్కెట్ల కోసం వచ్చే పాసింజర్లు- టికెట్ లేకుండా ప్రయాణం చేసినవా డిని- టి.సి. పట్టుకుని, తన దగ్గర నిలబె ట్టటం- టి.సి.కి సర్దిచెప్పి, పాసింజర్ ని మరొకసారి అలాంటి పని చేయవద్దని హెచ్చరించటం. ఇలాంటి చిన్న చిన్నవి తప్ప అతడు బాగా అలసిపోయేంత పని అతడికి లేదు. ఈ పనే అతడికి హాయిగా ఉందంటాడు.

* * * *

"ఆ! ఇప్పుడు చెప్పండి" నుదు టికి పట్టిన చెమట తుడుచుకుంటూ అడిగింది అఖిల విండో దగ్గర నిలబడి.

"నడచి వచ్చిన అలసట తీర్చు కోండి. లోపలికి వచ్చి కూర్చో కూడదు? అలా నిలబడే బదులు" ఆమె వంక చూస్తూ అన్నాడు.

"వద్దులెండి ఇక్కడ వేపచెట్టు గాలిలో హాయిగా ఉంది" చెప్పింది.

"లోపలికి రావటానికి భయమా?" అడిగాడు.

"నో! భయం మన దరిదాపులకి రావటానికి కూడా జంకుతుంది" తల విదిలిస్తూ అంది.

ఓ.కే. ఇవిగో మంచినీళ్ళు. విండో హోల్ లో నుంచి గ్లాసు అందిం చాడు. అవి తీసుకుని "థేంక్స్" చెప్పింది. త్రాగిన గ్లాసు విండో లోపలి నుంచి అందుకున్నాడు.

అఖిల కుతూహలంగా- విండో లోప లికి చూసింది. అక్కడక్కడా గోడలకి చిన్న చిన్న స్లిప్స్ అంటించి ఉన్నాయి. వాటి మీద నీతి సూక్తులు వ్రాసి ఉన్నాయి. చేతి వ్రాతతో వ్రాసిన- ఆ సూక్తులు క్రిందగా- 'కర్ణ' అని ఉంది. ఆమె ఆలోచనలో పడింది. అది చూసి-

"చాలా దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. దేని గురించి?" అడిగాడు.

"పెద్ద పెద్ద మహా వ్యక్తులు చెప్పిన సూక్తులు గుర్తు ఉన్నాయి. వాళ్ళ పేర్లు గుర్తు ఉన్నాయి కాని- ఈ 'కర్ణ' ఎవరు?" అడిగింది ఆసక్తిగా-

"కర్ణ అనే పేరు మీరు వినలేదా?"

"సూక్తులు వ్రాసిన వ్యక్తుల్లో కర్ణ అనే పేరు చదవలేదు" అంది.

ఏం 'కర్ణుడు' అనుకోవచ్చుగా?"

"ఇంపాసిబుల్- కర్ణుడు అయితే- కర్ణ అని వ్రాయాల్సిన అవసరం ఉండదు" ఖచ్చితంగా చెప్పింది.

"కలియుగ కర్ణ అనుకోండి" చెపుతూ నవ్వాడు.

"తమరయితే కాదు కదా?" అను మానంగా అడిగింది.

"హమ్మయ్య ఇంత ఉపోద్ఘాతం జరి గిన తరువాత అయినా- ఆ మాట అనగలిగారు" అన్నాడు.

"అంటే- మీకు ఇక్కడ చేసే పని ఏమీ లేక- ఇలా సూక్తులు వ్రాసుకుంటూ గోడలు పాడుచేస్తున్నారా?"

"ఏం చేస్తాను. ఇవి కాకపోతే పాడుకుంటూ ఉంటాను" చెప్పాడు.

"చాలా అదృష్టవంతులు, ఇంత

ప్రశాంతంగా ఉన్న ఈ ప్రదేశంలో మీరు పాడుకుంటున్నారు. చెట్లు, పక్షులు, కొండలు వింటుంటాయి మీ అద్భుత మైన గానాన్ని మిగతా చోట్ల ఇలా కుదురుతుందా?" అడిగింది

"ఇలాంటి చోట్లకి రావటానికి ఎక్కువగా ఎవరూ ఇష్టపడరు. అందుకే ఈ స్థానంలోంచి నేను కదలటం లేదు " చెప్పాడు

"ఇంతకు ముందు మీరు లేనప్పుడు ఒక వ్యక్తిని చూసానే."

"అవును. అతనికి మొట్టమొదటి పోస్టింగ్ ఇక్కడే అయ్యింది. ఇప్పుడు నైట్ డ్యూటీ అతడిదే. నేను వెళ్ళిన తరువాత- అతడి నైట్ డ్యూటి ప్రారంభ మవుతుంది. మేం ముగ్గురం ఉన్నాము. మేం ముగ్గురం మాకు అనుకూలంగా ఎడ్జస్ట్ చేసుకున్నాము డ్యూటీస్‌ని " వివరంగా చెప్పాడు కర్ణ.

"ఇంతకి అసలు విషయం చెప్పారు కాదు" అడిగింది.

"అయితే నేనెవరో ఇంతవరకు గుర్తురాలేదా?" అన్నాడు.

"ఊహు!" తల అడ్డంగా తిప్పి అంది

* * * *

"తుమ్ కితిని ఖూబ్ సూరత్ హో...
యే మేరే దిల్‌సే పూఛో.... .
ఇన్ ధడకనోంసే పూఛో......
యే మేరే దిల్‌పే దీవానా. . ."

అద్భుతంగా పాడుతున్న కర్ణని- మైమరచి చూస్తూ వింటున్నారు జనం

ఒకప్పుడు- మాధవపెద్ది రమేష్, చంద్రకాంత, కర్ణ. ఇత్యాది వాళ్ళు స్టేజి మీద పాటలు పాడుతుంటే- జనం వన్స్‌మోర్, వన్స్ మోర్ అనేవారు ఏ కొత్త సినిమా విడుదల అయినా- అందులోని పాటలు హిట్ అయినా- ఆ పాటలే జనాల నోట పలుకుతుం డేవి. అప్పుడు కిషోర్ కుమార్ పాటలు ఎక్కువగా వినిపిస్తూ ఉండేవి. కర్ణ వాయిస్- అతికినట్లుగా కిషోర్ కుమార్ వాయిస్ లానే ఉండేది. అలా అని కర్ణ కిషోర్ వాయిస్‌ని ఇమిటేట్ చేసాడని అనటానికి వీలులేదు. ఎందు కంటే- అతడి కంఠం మొదటి నుంచి అలానే ఉండేది.

దానికి తోడు- కిషోర్ పాటలు

"తుమ్‌కిత్నీఖూబ్‌సూరత్‌హో"

ఎక్కువగా ప్రచారంలో ఉండటంతో వీళ్ళు ఎక్కువగా ఆ పాటలే పాడుతుం డటంతో- కిషోర్‌కుమార్ మన మధ్యకి వచ్చి పాడుతున్నాడా? అనిపించేది

కర్ణ పాడే పాటలలో- ఎక్కువగా- 'తమ్ కితిని ఖూబ్ సూరత్‌హో' పాట పాడించి వినిపించుకునే వారు. ఏ ప్రోగ్రాంలోనైనా- అతడు ఈ పాట పాడకపోతే- చీటీల మీద వ్రాసి స్టేజి మీదకు- కుర్రాడి చేత పంపేవారు ఆ పాట పాడమని

కర్ణ ఈ పాట పాడుతున్నప్పుడు- టీనేజ్ అమ్మాయిలంతా- తమకు తామే

అందగత్తెలమన్నట్లు ఓర ఓరగా అబ్బా యిల వంక చూసేవారు ప్రోగ్రాం మొదలు పెట్టగానే- ఈపాట పాడమ నేవారు జనం అలా పాడగానే- 'ఇంక వినేశాంలే!' అనే భావం వాళ్ళల్లో కలగ కుండా ఉండటానికి ముందుగా- వేరే పాటలు పాడి- మధ్యలో ఈ పాట పాడేవాడు.

గొంతులో- విషాదం పలికించే గాయకులలో ముఖేష్, కిశోర్‌కుమార్- ఈ ఇద్దరూ- విషాదగీతాలు పలికించిన క్యాసెట్స్ వినాలంటే-

గదిలో లైట్స్ ఆర్పివేసి- చిన్నగా డిమ్ లైట్ వేసుకుని- ఈ 'దర్ద్ భరే ఆవాజ్' (విషాదం పలికే కంఠం) టేప్ రికార్డ్ ఆన్ చేసి- కళ్ళు మూసుకుని వినాలి వీళ్ళ పాటలలోని మధురిమ, పాటలలోని అర్థం ఎంతో అద్భుతంగా ఉంటాయి. ఆ పాటలు విన్నప్పుడు కలిగే ఆనందం, ఆ ప్రశాంతత- మనకి ఎక్కడా కనిపించవు.

కర్ణ వాయిస్‌లో కూడా చాలా ప్రత్యేకత ఉంది. కొన్ని వేల మంది ఆడియన్స్ ముందు- అతడు ఎవరి ఎంకా చూడకుండా- పక్కన ఇన్‌స్ట్రుమెంట్‌తో- తన కంఠం కలిపి- తను ఒక ట్రాన్స్‌లోకి వెళిపోతున్నట్లుగా కళ్ళు మూసుకుని పాడతాడు అలా పాడటం వలనే- అతడి కంఠం అంత అద్భుతంగా ఉంటుందని- ప్రజల అభిప్రాయం ప్రతి పాటకి అతడు అదే విధంగా ఫాలో అవు తుంటాడు. అప్పుడప్పుడే యవ్వనంలోకి అడుగు పెడుతున్న అమ్మాయిలు- కర్ణ అంటే చాల ఇష్టపడేవారు కర్ణమాత్రం 'రాముడు మంచి బాలుడు' అన్నట్లు తన పాటలు- తన చదువు కాలేజి తప్ప- అమ్మాయి ల గురించి ఆలో చించే తీరిక అతడికి లేదు తల్లి, తండ్రి క్రమశిక్షణలో పెరిగిన వ్యక్తి సరదాగా పాడుకుంటూ- అక్కడక్కడా ప్రోగ్రాంస్ ఇచ్చేవాడే కాని- అదే ప్రొఫెషనల్‌గా పెట్టుకోలేదు. అతడే కాని ప్రొఫెషన ల్‌గా- పాటలే నా జీవితం అనుకుంటే- నేషనల్ గాయకుడు అయ్యేవాడు. ప్రతి గాయకుడిపాట, అన్ని రకాల భాషలలోని పాటలు పాడేవాడు.

* * * *

పాటల పోటీల్లో పాల్గొన్నప్పుడు- ఆడపిల్లలంతా కర్ణకే బహుమతి వస్తుం దని నిర్ణయించేసారు. ఎప్పటికంటే అద్భుతంగా జరిగాయి పాటల పోటీలు. ముఖ్యంగా కర్ణ పాడిన ఒక విషాద గీతం , అందులో పలికించిన భావం, ఆ మధురిమ ప్రేక్షకులని ముగ్ధుల్ని చేసాయి . ఈ పాటకే బహుమతి వచ్చింది.

"కోయీ లౌటాదే మేరీ- బీతీ హువే దిన్" "రిపీట్"

"బీతే హువేదిన్ వో... మేరే ప్యార్ ఫల్ ఛీన్..."

(ఎవరైనా నా గడిచిపోయిన రోజు లని తిరిగి ఇవ్వండి. గడచిపోయిన

"డెంటల్ హెల్త్ క్విజ్" 3

1. పిల్లల్లో వుండే పాలపల్ల సంఖ్య.

(ఎ) 10 (బి) 15 (సి) 20.

2. సాంకేతిక భాషలో పాలపల్లను యీ విధంగా పిలుస్తారు.

(ఎ) మిల్క్ టీత్ (బి) డెసిడ్యుయస్ టీత్ (సి) చిల్డ్రన్ టీత్.

3. పాల దంతాలు, స్థిర దంతాలు కలిసి వుండడాన్ని యిలా అంటారు

(ఎ) మిక్స్‌డ్ డెంటిషన్ (మిశ్రమ ధంతాలు)(బి) డబుల్ డెంటిషన్ (సి) ఫాల్స్ డెంటిషన్.

4. పిల్లల్లో మొదటి స్థిర దంతం, యీ వయస్సులో వస్తుంది.

(ఎ) 6-7 సం.లు (బి) 5-8 సం.లు (సి) 4-6 సం.లు.

5. పిల్లల పాలపల్లల్లో కన్పించని పల్లు.

(ఎ) ప్రీ- మోలార్లు + జ్ఞానదంతం (బి) ప్రీ- మోలార్లు + మోలార్లు (సి) కెనైన్.

6. దవుడల్లో అసలు పల్లు రాకపోవడాన్ని యీ విధంగా పిలుస్తారు.

(ఎ) ఎక్సోడాన్షియా (బి) ఎండోడాన్షియా (సి) ఎనోడాన్షియా.

7. చీల్చే పల్లను యీ విధంగా పిలుస్తారు.

(ఎ) మోలార్లు (బి) ప్రీ- మోలార్లు (సి) కెనైన్లు.

8. పసి పిల్లల దవుడలలో మొదట వచ్చేపల్లు.

(ఎ) చీల్చేపల్లు (బి) కత్తిరించే పల్లు (సి) విసురుడు దంతాలు.

9. పల్లతో ఆహారాన్ని నమలడాన్ని యిలా అంటారు.

(ఎ) మాస్టికేషన్ (బి) క్రషింగ్ (సి) ఈటింగ్.

10. దవుడలలోని పల్ల సంఖ్యను సూచించే సాంకేతిక పద్ధతిని యిలా పిలుస్తారు.

(ఎ) టీత్ కౌంటింగ్ (బి) డెంటల్ ఫార్ములా (సి) టీత్ ఫార్ములా.

జవాబులు
1. (సి) 2. (బి) 3. (ఎ) 4. (బి) 5. (ఎ) 6. (సి) 7. (సి) 8. (బి) 9. (ఎ) 10. (బి)

"తుమ్ కిత్ని ఖూబ్ సూరత్ హో"

రోజుల్లో నా ప్రేమ ఫలాన్ని ' లాక్కున్నారు.)

తరువాత పాట 'తుమ్ కితిని ఖూబ్ సూరత్ హో'- కళ్ళుమూసుకుని- ట్రాన్స్‌లోకి వెళ్ళిపోతున్నట్లుగా పాడుతున్న అతడికి -కళ్ళు తెరచి చూసేసరికి- అర విరిచిన లేత గులాబి మొగ్గలా ఉన్న అఖిలని చూడటం జరిగింది. అఖిల తన ప్రక్కన కూర్చున్న ఇంకో అమ్మాయికి- స్టేజి వంక చూపుతూ మాట్లాడుతుంది.

ఆ అమ్మాయిని చూసిన కర్ణకి - 'ఖూబ్ సూరత్-' అంటే ఈ అమ్మాయే అనిపించింది. అలా అతడిని ఆకర్షించిన అమ్మాయిని చాలాసార్లు బజారులో, పిక్చరులో- ఫ్రెండ్స్‌తో వెళుతున్నప్పుడు ఎన్నో సార్లు చూసాడు. కాని పులకరించ లేకపోయాడు. అతడితోపాటు ఎవరో ఒకరు ఉండటం, ఆ అమ్మాయితోపాటు ఎవరో ఉండటం.

ఫ్రెండ్స్‌తో ఉన్నప్పుడు- రోడ్డు మీద వెళుతున్న అఖిలని ఆపి మాట్లాడుకోవటం- అందులోను అల్లరి అబ్బాయిలయిన తన స్నేహితులు ఉండగా ఆ అమ్మాయిని పలుకరించ లేకపోయాడు. ఎందుకంటే- తరువాత అల్లరి పెట్టేస్తారని. ఎట్లాగో ఆ అమ్మాయి పేరు మాత్రం తెలుసుకోగలిగాడు. కాలక్రమేణా- రోజులు, నెలలు, సం.లు గడచిపోతున్నాయి.

కాని కర్ణ మనసులో రూపుదిద్దుకున్న ఆ అమ్మాయి రూపం మాత్రం చెక్కు చెదరలేదు. తరువాత- తరువాత అతడు పాటలు పాడటం తగ్గించేసాడు. స్నేహితులు ఎవరికి వారు- ఎక్కడెక్కడికో వెళ్ళిపోయారు. చదువు పూర్తి అయిన తరువాత టెంపరరీగా ఎన్నో ఉద్యోగాలు చేసాడు.

ఎక్కడ ఉన్నా- అతడికి- నోటి వెంట ఖూబ్ సూరత్ పాట విని పిస్తూ ఉండేది. స్టార్ హోటల్స్‌లో- కొన్నాళ్ళు 'సింగర్'గా చేరాడు. అక్కడి పద్ధతులు, ఆ వ్యవహారం అతడికి నచ్చలేదు. అలా ఎన్నో ఉద్యోగాలు మారి; మారి- ఆఖరికి- పర్మినెంట్‌గా

రైల్వేలో జాయిన్ అయ్యాడు. అతడి పాటలకి పూర్తిగా ఫుల్‌స్టాప్ పడిపోయింది. సాదా సీదాగా అతడు జీవిస్తున్నాడు. ఎక్కడ ఉన్నా- ఎలా ఉన్నా- అఖిల మాత్రం అతడి ఊహాల్లో మెదులుతూనే ఉంది.

* * * *

"ఇదీ సంగతి ఇప్పటి కయినా గుర్తు వచ్చిందా?" అడిగాడు.

"ఎప్పటి మాట చాల చిత్రంగా ఉందే! మన ఇద్దరం కలసి మాట్లాడుకోలేదు. పరిచయం చేసుకోలేదు. అయినా నేను మీకు అంత గుర్తు ఉన్నానంటే- ఆశ్చర్యంగా ఉంది. ఎన్నో సం.లు గడచిపోయాయి. మేం ఆ ఊరు వదిలి వెళ్లిపోయాము కాలగమనంలో ఎన్ని మార్పులు- మీ జ్ఞాపక శక్తికి నా జోహార్లు" నవ్వుతూ చెప్పింది.

చిరు చీకటి పడసాగింది. పక్షులు వేప చెట్టుమీద చేరి గోల గోలగా అరుస్తున్నాయి. అఖిల వాచి చూసుకుంది "మాటలలో పడి సమయం తెలియలేదు. అవును ఇంతవరకు ట్రైన్ రాలేదేమిటి?" అడిగింది.

"లైన్ సరిగ్గా లేదు. మధ్యాహ్నం నుంచి ట్రైన్స్ ఆలస్యంగానే వస్తున్నాయి" చెప్పాడు.

'మీరు ఎక్కడ ఉంటున్నారు?' అడిగింది.

"ఈ స్టేషన్‌కి నాలుగు స్టేషన్ల అవతల ఉంటున్నాను. నా డ్యూటి కూడా అయిపోయింది. ట్రైన్ ఆలశ్యం వలన, నా కోలీగ్ కూడా రావటం ఆలశ్యం అయ్యింది. అతడు వచ్చే ట్రైన్‌లో మీరు వెళతారు. మీకు ఎదురు వచ్చే ట్రైన్‌లో నేను వెళతాను" చెప్పాడు.

"మీకు క్వార్టర్స్ ఇస్తారు కదా? ఇక్కడ దగ్గరలో క్వార్టర్ ఏమీ లేదా?" అడిగింది.

'ఉంది. ఇప్పుడు చీకటి పడింది. రేపు చూపిస్తాను ఆ క్వార్టర్. పగలంతా గడపవచ్చుగాని- రాత్రిపూట మాత్రం ఈ ప్రదేశం శ్మశాన నిశ్శబ్దంగా ఉంటుంది' అన్నాడు.

ఇంతలో అటు వెళ్ళే ట్రైన్- ఇటువచ్చే ట్రైన్ రెండు వస్తున్నట్లుగా సూచన అందుకుంటూ- తన పనిపూర్తి చేసుకుంటున్నాడు. ట్రైన్ ఆలస్యం వల్ల- అక్కడక్కడా సిమెంట్ బెంచీల మీద కొంతమంది మనుష్యులు కూర్చుని ఉన్నారు వెయిట్ చేస్తూ-

ట్రైన్ రావటంతో కొంచెం హడావిడి మొదలు అయ్యింది. అతడి దగ్గర వీడ్కోలు తీసుకుని ట్రైన్ ఎక్కి చేయి ఊపింది అఖిల.

* * * *

అఖిల తన పని త్వరగా పూర్తిచేసి వడి వడిగా అడుగులు వేయసాగింది ఈ రోజు కర్ణ వాళ్ళింటికి రమ్మని ఆహ్వానించాడు త్వరగా వస్తే ఇద్దరం కలిసే వెళదామని చెప్పాడు.

ఆమె స్టేషన్‌కి చేరుకునేసరికి, అప్పుడే లోకల్ ట్రైన్ వచ్చి ఆగివుంది. కర్ణ అఖిల కోసం చూస్తూ కంపార్ట్‌మెంటుకి సమీపంలో నిలబడి ఉన్నాడు ట్రైన్ కదలబోతుండగా- ఆయాసపడుతూ- ప్లాట్‌ఫాం మీదకు పరుగుతీసి- కంపార్ట్‌మెంటు ఎంట్రెన్స్‌లో నిలబడిన కర్ణ తన చేయి ఆమెకి అందివ్వగా- ఆ చేయి పట్టుకుని ఎక్కింది. ట్రైన్ ప్లాట్‌ఫాం దాటింది.

"హమ్మయ్య గుండె దడ ఇప్పటికి తగ్గింది" అంది.

ఈ మాత్రం దానికే అంత గుండె దడనా? అడిగాడు.

"ట్రైన్ మూవ్ అవుతుంటే ఎక్కటం చాలకష్టం. మీరంతా రన్నింగ్ ట్రైన్‌లోకి ఎలా ఎక్కుతారో తెలియదు" అంది.

"అలవాటు అంతే" అన్నాడు.

ఏదయినా గాని- అంత పరుగులు పెట్టి వెళ్ళాల్సి వస్తే కొంచెం ముందుగా బయలుదేరాలి. అంతేగాని. ఇలా హడావిడిగా వెళ్ళి -ప్రాణాలకి అపాయం తెచ్చుకునే పరిస్థితికి మాత్రం, నేను ఇష్టపడను" అంది ఆలోచిస్తూ.

"మరి త్వరగా రావచ్చు కదా?" అన్నాడు.

"మీ రైల్వే డిపార్ట్‌మెంట్ ఇంత ఖచ్చితంగా టైమ్ మెయిన్‌టెయిన్ చేస్తుందని తెలియక" అంది.

"ఏమైనా మీ విషయాలు చెప్పండి' అంది మాట మార్చి

"ముందు మీ విషయాలు చెప్పండి" అన్నాడు

"చెప్తానుగాని ఒక పాట పాడండి. ఇక్కడ మన ఇద్దరిమే కదా ఉన్నాము" అంది

"ఇక్కడ మన ఇద్దరం ఉన్నా- మీవెనక- నా వెనుకా ఉన్న వాళ్ళు వచ్చేసి ఇక్కడే కూర్చుంటారు" అన్నాడు.

"పోని ఈ విధంగా అయినా మీ పాట వినే అదృష్టం వాళ్ళకి కలుగుతుంది. ఇదొక కొత్త రకం ప్రోగ్రాం అనుకుంటారు" చెప్పింది.

"ఏ పాట పాడనూ? అదే పాటనా?" అడిగాడు.

జెబాపై సల్మాన్ కన్ను

రాజ్‌కపూర్ ఫిలిమ్స్ బేనర్ క్రింద తయారవుతున్న 'హెన్నా'లో హీరోయిన్‌గా నటిస్తున్న జెబాపై సల్మాన్‌ఖాన్ కన్నేశాడు ఆ పిల్లను ఎత్తుకు పోవాలని పథకం వేశాడుట ఈ విషయమై సల్మాన్ ఖాన్‌కు-చింపూ కపూర్‌కు మధ్య గొడవైంది. ఈ చిత్రం షూటింగ్ జరిగే మనాలీలో రెండేళ్లక్రితం ఒక హోటల్లో జరిగిన పార్టీలో వీళ్ళిద్దరూ కొట్టుకున్నారట అప్పట్నుంచి వీళ్ళిద్దరిమధ్యా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది ఆ కోపం మనసులో పెట్టుకొనే సల్మాన్‌జెబాను ఎత్తుకు పోదామని అనుకోనుంటాడు

"వద్దు వేరే ఏదైనా పాడండి. ఎప్పుడూ అదే పాటనా?" అంది.

"ఆ పాట నాకు చాల ఇష్టం. ఆ పాట పాడుతూ మిమ్మల్ని ఊహించుకుంటూ ఉంటాను" అన్నాడు.

"మీరు వంటరిగా ఉన్నప్పుడు పాడుకోండి. ఇప్పుడు వద్దు."

అతడు ఆమె వంక ఒకసారి చూసి- కళ్ళు మూసుకుని ట్రాన్స్‌లోకి వెళ్లిపోతున్నట్లుగా-

"జిందగీకే సఫర్ మే గుజర్ జాతిహై....

జో మకా... ఓ ఫిర్ నహి ఆతీ .. ఓ ఫిర్ నహి ఆతీ...."

అలలు అలలుగా తేలివస్తున్న అతడి గానం ఆ గానంలోని విషాదం, ఆ పాటలోని మధురిమ, ఆ పాట అర్థం విని- ఆ కంపార్ట్‌మెంట్ లోని వారందరూ ఒక చోట చేరి తన్మయంగా విన్నారు. పాట పూర్తి అయి కళ్ళు తెరచిన కర్ణకి- చప్పట్లు కొడుతూ- మెచ్చుకోలుగా తన వంక చూస్తున్న ప్యాసింజర్స్‌ని చూసి- చిన్నగా నవ్వాడు.

దిగవలసిన స్టేజి రావటంతో అదే ఆఖరి స్టేషను- అక్కడి నుంచి మళ్ళీ లోకల్ ట్రెయిన్ పెద్ద స్టేషనుకి బయలుదేరుతుంది. ఆ ట్రైన్ ఇంజన్- విడివడి ఇటు కంపార్ట్‌మెంట్‌కి ఎటాచ్ అవటానికి సిద్ధం కాసాగింది. ఒక పదిహేను నిముషాలకి బయలుదేరుతుంది

ఫ్లాట్‌ఫాం మీదకి దిగిన- అఖిల

"తుమ్‌కితినీ ఖూబ్ సూరత్ హో"

కాసేపు అక్కడే నిలబడి కర్ణ చెపుతున్న విషయాలు వింది. అక్కడే సమీపంలో గల రైల్వే క్వార్టర్ సమీపించారు ఇద్దరూ.

కొంతమంది పిల్లలు గోల గోలగా ఆడుకుంటున్నారు. కర్ణని చూడగానే నలుగురు పిల్లలు 'డాడీ' అంటూ చుట్టూ నిలబడిపోయి- అఖిలని చూసి ఆగిపోయారు. కొత్త మొహం కావటంతో-

"మా పిల్లలు. శ్వేత, సంస్కృతి, ప్రథమ్, ద్వితీయ్ ఈమె ఆంటీ" అని పరిచయం చేసాడు కర్ణ

"చాలా అందమైన పేర్లు" మెచ్చుకుంటూ అంది. ఈ లోపుగా పిల్లలు లోపలికి వెళ్ళి- "ఎవరో కొత్త ఆంటీ వచ్చారు." అని చెప్పడంతో- ఆమెని ఆహ్వానించడానికి బయటకు వచ్చిన భార్యని చూసి-

"నా భార్య రెయినా- ఈమె అఖిల." అంటూ ఒకరికొకరిని పరిచయం చేసి లోపలికి వెళ్లిపోయాడు కర్ణ. అఖిల రెయినా వంక ఒకసారి చూసి పలకరింపుగా నవ్వి ఆమెతోపాటు లోపలికి వెళ్ళి కూర్చుంది. మంచి నీళ్ళు ఇవ్వాలని లోపలికి వెళ్ళింది రెయినా.

రెయినా- సామాన్యంలో- ఇంకా సామాన్యంగా ఎటువంటి ప్రత్యేకతలు లేకుండా ఉంది. ఇల్లు చాల శుభ్రంగా. పిల్లలు శుభ్రంగా, ఆ ఇంట్లోకి రాగానే- మనసుకి, ఆహ్లాదంగా ఉన్నారు. ఎటువంటి డాబులకి పోకుండా-సింపుల్‌గా, ప్రశాంతంగా జీవిస్తున్నట్లుగా ఉన్నారు ఆ కుటుంబం . రెయినా గ్లాసుతో నీరు తెచ్చి, అఖిలచేతికి ఇచ్చింది. 'థేంక్స్' చెప్పి తీసుకుంది.

ఈ లోపుగా- కర్ణ మొహం వాష్ చేసుకుని- టవల్‌తో తుడుచుకుంటూ వచ్చి-

"రెయినా- కాఫీ, ఏదైనా టిఫిన్ చేసి తీసుకురా" చెప్పాడు. ఆమె లోపలికి వెళ్ళింది. ఆమె వెనుకనే- అఖిల కూడా వెళ్ళింది. "కాఫీ చాలు-టిఫెన్ ఏమి చేయవద్దు " అంది.

"మొట్ట మొదటిసారిగా మా ఇంటికి వచ్చారు. అందులోను- మా వారి చిన్ననాటి స్నేహితురాలు. నేను చెయ్యకుండా ఉండలేను. మీ బలవంతం మీద నేను చెయ్యలేదనుకోండి ఆయనే స్వయంగా వచ్చి చేస్తారు." చెప్పింది ఉల్లిపాయలు కోస్తూ.

అఖిల రెయినా మాట్లాడుతున్నంతసేపూ ఆమె మొహాన్ని గమనించసాగింది. ఆమె మామూలుగా మాట్లాడుతుందా? లేక ఏదైనా అనుమానంగా మాట్లాడుతుందా? అని- అటువంటి దేమి ఆమె మొహంలో కనిపించలేదు. చాల స్వచ్ఛంగా, కలుపుగోలుగానే మాట్లాడసాగింది.

"అంటే మొట్టమొదటి సారి వస్తేనే- మర్యాద చేసినట్లా? రెండవసారి వస్తే బయటనుంచే పంపించేస్తారా?" ఆమె చేస్తున్న పని తను అందుకుంటూ అంది

"ఛ. ఛ అలా అనికాదు" నొచ్చుకుంటూ అంది.

"మీరు అంత నొచ్చుకుంటార. ఏమిటి? సరదాగా అన్నాను

అంతే- నవ్వుతూ అంది అఖిల

రెయినా చేతిలోని శెనగపిండి డబ్బా అందుకుంటూ-

ఇద్దరూ కలసి- పకోడీలు, కాఫీ తయారుచేసారు. పిల్లలు, కర్ణ- అందరూ తలా ఒక ప్లేట్ అందుకుని కబుర్లు చెప్పుకుంటూ తిన్నారు.



ఆ కుటుంబం స్నేహానికి విలువనిచ్చే వాళ్ళుగా ఉన్నారు.

కర్ణని పాటలు పాడమని పిల్లలు గొడవ చేయసాగారు

"ఇంటికి రావటంతోనే- పిల్లలు ఆయన్ని పాట పాడమని గొడవ చేస్తుంటారు" చెప్పింది రెయినా

"అయితే పిల్లలకి కూడ కర్ణగారి పాటలు అంటే ఇష్టమన్నమాట. నేను కూడా వీళ్ళకి తోడు. పాడండి" అంది అఖిల.

"మరి నీ అభిప్రాయమో?" అడిగాడు కర్ణ.

"ఎప్పుడైనా కాదన్నానా? మీరు పాడతానంటే" చిరుకోపంగా అడిగింది

"పాడు డాడీ" ఏక కంఠంతో అన్నారు పిల్లలు

"ఓకే. ఓకే." అంటూ గొంతు సవరించుకుని-

"ధూ ప్ మే నికలా నకరో. రూప్‌కి రాణీ
గోరా రంగు కాలాస పడ్ జాయే...."

పాట పూర్తి అవుతుండగానే- ఇంకొకటి అని అరిచారు.

"ప్రథమ్ అంటే నీ గొంతు విని లేదు కాబట్టి నీవు పాడు." చెప్పాడు కర్ణ

"మీ అబ్బాయి కూడ పాడతాడా?" ఆశ్చర్యంగా అడిగింది.

"వింటే ఆశ్చర్యపోతారు. వాడి వయసు పన్నెండేళ్ళు అయినా- వాడు పాడే పాటలు ఎంతో విషాదంగా ఉంటాయి. వినండి. ఆ కంఠంలో- అంత విషాదం ఎలా పలికిస్తాడో తెలియదు. వాడు పాడగలడని నాకే తెలియదు. వాడి ఫ్రెండ్స్ చెప్పగా తెలిసింది ఆయన ఏ రోజూ శ్రద్ధగా కూర్చుని నేర్పినది లేదు." అంది రెయినా.

"ఊ స్టార్ట్ చెయ్యి" అన్నాడు కర్ణ.

అఖిల ఇంట్రస్టింగ్‌గా ప్రథమ్ వంక చూడసాగింది.

"ఝూమ్‌తీ చలీ హవా ..
ఫిర్ భులాగయా కోయీ . ...
భుజితి భుజితి ఆగ్ కో.....
ఫిర్ జలాగయా ... కోయీ.....
-ఝూమ్"

(తిరిగుతూ వెళ్లిపోతున్న గాలిని మళ్ళీ ఎవరో పిలిచారు ఆరిపోతూ- ఆరిపోతూ ఉన్న నిప్పుని మళ్ళీ ఎవరో వెలిగించారు)

"వెల్ డన్ మైడియర్ సన్- ఇంత విషాదమైన పాట- ఇంత మధురంగా నీ గొంతులోంచి వింటుంటే- నా మనసు ఎందుకో బరువుగా అయిపోయింది ప్రథమ్

చాల వింతగా ఉంది ఎంత బాగా పాడావు. ఇంత చిన్న వాడు అంత విషాదం పలికించటమా? నిజంగా ఎంత బాగుంది నీకంఠం. ఇక్కడి వాతావరణం బరువుగా ఉన్నట్లు లేదూ?" అడిగింది అఖిల ప్రథమ్ తల నిమురుతూ- అవునన్నట్లుగా తల ఊపింది రెయినా-

"ఎక్కడ నేర్చుకున్నావు బాబూ?" అడిగింది.

"డేడీ పాడుతున్నప్పుడు శ్రద్ధగా వినేవాడిని- అలా అలా అలవాటయిపోయింది" చెప్పాడు ప్రథమ్ సిగ్గుపడుతూ-

"రెయినా-మీ ఇంట్లో ఒక కిశోర్‌కుమార్, ఒక ముఖేష్ వారసులు ఉన్నారు. ఇంతకంటే అదృష్టం ఏం కావాలి. చక్కని కంఠం ఉండటం ఎంత మందికి లభిస్తుంది మీ అబ్బాయిని ఎంకరేజ్ చేస్తుండండి" చెప్పింది.

"అలాగే " అన్నట్లు తల ఊపింది.

"అవును అడగటమే మరచిపోయాను. మీరు ప్రోగ్రాంస్ ఇవ్వటం ఎందుకు మానేసినట్లు?" అడిగింది అఖిల కర్ణని.

"చెప్పానుగా జీవితాన్ని బిజీగా గడపాలనుకోలేదు. భార్యా, బిడ్డలకి దూరం కావాలనుకోలేదు. అందుకే- ఎన్ని ఆఫర్స్ వచ్చినా- తిరస్కరించాను. ఇలా జీవించటమే బాగుంది" రెయినా వంక చూస్తూ చెప్పాడు. భర్త వంక ప్రేమగా చూసింది.

మంచి కంఠం ఉండి- అద్భుతంగా పాడగలిగే నేర్పు ఉండి- వచ్చిన ఆఫర్స్‌ని కాలదన్నుకునేవారిని మిమ్మల్ని

చిట్కాలు

రసం త్వరగా తీయాలంటే!

నిమ్మకాయ రసం త్వరగా రావాలంటే ఐదునుంచి ఏడు నిమిషాలు వేడినీళ్లలో వుంచి ఆ తరువాత రసం పిండాలి!



ఫ్రిజ్ ఎలర్జీ

పుచ్చకాయను ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో ఉంచరాదు అలా అయితే రంగు రుచి వాసన కోల్పోతుంది

అలాగే అరటిపండ్లను ఫ్రిజ్‌లో వుంచకూడదు ఉంచితే తీపి తగ్గిపోతాయి



చెడిపోకుండా ఉండాలంటే...

మామిడిపండ్లను ఎండుగడ్డిపై పరిచి వుంచితే కుళ్ళిపోకుండా వుంటాయి. ద్రాక్షపండ్లు గాలిదూరే వెదురు బుట్టలో వుంచితే కుళ్ళిపోకుండా వుంటాయి వీటిని తినే ముందే కడగాలి ముందే కడిగి వుంచితే కుళ్ళువాసన వస్తాయి

-కె వాణిప్రభాకరీ

"తుమ్‌కితినీ ఖూబ్‌సూరత్ హో"

ఒక్కడినే చూసాను" అంది అఖిల.

"నాకు జీవితం తృప్తిగా ఉంది. ఉన్నదానిలో హాయిగా జీవిస్తున్నాను. ప్రోగ్రాంస్ ఇవ్వటం దానిలో పేరు, ప్రఖ్యాతలు, బిజి, బిజీలైఫ్. పది నిముషాలు కుటుంబ సభ్యులతో గడిపే అవకాశం ఉండదు. ఎంత సంపాదించినా- పేరు, ప్రఖ్యాతులు వచ్చినా- జీవితంలో కొన్నిటిని త్యాగం చెయ్యాల్సి వస్తుంది. ఆ త్యాగం ఆ ఉరవడిలో గొప్పగానే ఉండవచ్చు- తరువాత రిలైజేషన్- అనుభవించాల్సిన వయసు దాటిపోయిన తరువాత- ఆలోచించి ప్రయోజనం ఏముంది?" అతి సామాన్యంగా చెప్పాడు కర్ణ.

అతడి మాటలకు అబ్బురపడుతూ చూసింది అఖిల

"అది సరేగాని- ఎంతసేపు మేము మాట్లాడటమేనా?" మీ గురించి ఏమి చెప్పరే అన్నాడు.

"నా గురించి చెప్పటానికి ఏమీ లేదు" ఎటో చూస్తూ అంది అఖిల.

"చెప్పటానికి ఇష్టం లేకపోతే వద్దు" అన్నాడు.

"అలా అని కాదు నాకు అనుభవాలు, త్యాగం, జీవితం అంటూ ఏమీ లేదు, వికలాంగుల స్కూల్లో పనిచేస్తున్నాను నేను రోజూ వెళ్ళేది అక్కడికే-" నెమ్మదిగా అంది.

"అంటే పెళ్ళి చేసుకోలేదా?" ఆమెని పరిశీలనగా చూస్తూ అన్నాడు. చేసుకోవాలనే అనుకున్నాను. కాని- కాలం కాటేసింది" అంది. వాచి చూసుకుంటూ ఇంక వెళ్తాను అన్నట్లుగా లేచి నిలబడింది.

"భోజనం చేసి వెళ్ళండి కాసేపు ఆయన చేత పాటలు పాడి వినిపించుకుందురుగాని" అంది రెయినా- అఖిల మొహంలో కనిపిస్తున్న నీలి నీడలు చూసి- ఆమె చాల బాధపడుతున్నట్లుగా ఉందని- వాతావరణం చాల బరువుగా ఉన్నట్లు- మళ్ళీ అఖిలని మామూలుగా చెయ్యాలని అనుకుంది రెయినా.

"వద్దు నేను వెళ్ళేటప్పటికి చాల రాత్రి అయిపోతుంది. ట్రైన్ దిగిన తరువాత- కొంచెం నడవాలి" అంది

'దగ్గరలో ఇల్లు చూసుకోక పోయారా?' ఇటు స్కూలుకి వెళ్ళాలన్నా- అటు ఇంటికి వెళ్ళాలన్నా అంతంత సేపు నడిచే చోట ఇల్లు ఎందుకు తీసుకున్నారు?" అడిగింది రెయినా-

"కొంత దూరం నడవటం వలన- శరీరానికి వ్యాయామం చేసినట్లుగా ఉంటుంది రాత్రి పడుకోబోయే ముందు- ఇంక ఏ ఆలోచనలు నా మనసులో చోటు చేసుకోకుండా నిద్ర ముంచుకువచ్చేస్తుంది. మామూలుగా అయితే- నాకు టైమ్ చాలా తక్కువ- ఈ విధంగా అయితే నాకు ఎక్సర్ సైజు అయినట్లు ఫీల్ అవుతాను" చెప్పింది అఖిల.

"ఆలస్యం అయితే పరవాలేదు. కొంతదూరం వరకు ఆయన్నే పంపిస్తాను తోడుగా" అంది రెయినా-

"వద్దు భయమని కాదు మళ్ళీ కర్ణ గారు ఎందుకు? ఉంటానులే. భోజనం చేసే వెళతాను" అంది. అఖిలకి ఆ ఇంట్లోంచి వెళ్లబుద్ధి కావటం లేదు. ఒంటరిగా ఇన్నాళ్ళు ఉంది. ఇప్పుడు సరదాగా మాట్లాడుతున్న ఆ కుటుంబాన్ని చూస్తుంటే- ఎంతో ముచ్చటగా ఉంది. అదే మాట రెయినాతో అంటే- మృదువుగా నవ్వి ఊరుకుంది.

పిల్లలు హోంవర్క్ చేసుకుంటామని ముందు వరండాలోకి వెళ్ళారు. రెయినా కూరలు తీసుకువచ్చి- అక్కడే కూర్చుని- కత్తిపీట ముందేసుకుని- కూరలు తరగసాగింది.

అఖిల-పిల్లలు వరండాలో కూర్చుని చదువుకుంటున్నారని చూసి- మొదలు పెట్టింది. తను చెప్పబోయే విషయాలు.

"ఇందాక పిల్లలు ఎదురుగా ఉన్నారని చెప్పలేదు. ఈ విషయాలు వింటే వాళ్ళ మనసులు పాడవుతాయి."

"కొన్ని సం.లు క్రితం-నాకు పెళ్ళి నిశ్చయం చేసారు. నన్ను చేసుకోబోయే వ్యక్తి- మంచి పొజిషన్‌లో ఉన్నవారు. చాల ఆస్తిపాస్తులు. ఒక్కరే సంతానం- తల్లి, తండ్రికి గారాల పుత్రుడు- అందం ఐశ్వర్యం, హోదా అన్నీ ఉన్నాయి. అటు వాళ్ళకి, ఇటు వాళ్ళకి పూర్తిగా ఇష్టమయిన సంబంధం. నన్ను కోరికోరి చేసుకుంటామని ముందుకు వచ్చారు."

అవును. మిమ్మల్ని వదులుకోవటానికి ఏ వ్యక్తీ ఇష్టపడడు. చూసిన మొదటి క్షణంలోనే- మీ ఆకర్షణలో పడిపోతారు" అంది రెయినా అఖిల మాటలకి అడ్డువస్తూ.

"అందుకే- దేవుడు చాల పెద్ద శాపం ఇచ్చాడు" రెయినా వంక చూస్తూ అంది అఖిల.

"ఊ ప్రోసీడ్" అన్నాడు కర్ణ.

"పెళ్ళి ఒక నెల ఉందనగా- ఆయన అప్పుడప్పుడు మా ఇంటికి వస్తూ ఉండేవారు. అవి, ఇవి మాట్లాడేవారు. పిక్చర్స్‌కి, షికార్లకి, షాపింగ్‌లకి వెళుతుండేవాళ్ళము. ఇంట్లో ఎవరూ అభ్యంతరం పెట్టలేదు కాబోయే భార్యా, భర్త అని ఫ్రీగానే వదిలారు. పెళ్ళికి నాకు ఏమేమి పెట్టాలనుకున్నారో అన్ని సమస్తం తన చేతుల మీదుగానే కొన్నారు. నాకు ఏ చీరలు నప్పుతాయో? ఏ కలర్స్ బాగుంటాయో! చెపుతూ సెలెక్ట్ చేసేవారు. పెళ్ళికి ముందే- మేము చాలా హేపీగా తిరిగాము. ఒకరికొకరం బాగా పరిచయం ఉన్న వాళ్ళలాగ మెలిగాము.

కొడుకును అమ్మబోయిన దంపతులు

విశ్వామిత్రుడి కిచ్చిన మాట నిలబెట్టు కొనేందుకు అలనాడు సత్య హరిశ్చంద్రుడు భార్యా బిడ్డల్ని సైతం అమ్ముకున్నాడన్న సత్యం అందరూ ఎరిగినదే కాని ఈనాడు తమకున్న అప్పుల్ని తీర్చలేక డబ్బుకోసం కన్నకొడుకుని అమ్ముకునేందుకు సిద్ధపడ్డారట ఒక దంపతులు.

ఆగ్నేయ విక్టోరియాలోని ఒక పట్టణంలో నివసించే ఫిలిప్, జుధవాల్టర్ అనే దంపతులు తమకున్న ముగ్గురు కొడుకుల్లో ఒక కొడుకును అమ్ముతామని ప్రకటించారట. వారు చేసిన అప్పులు 15 వేల డాలర్లున్నాయని అంత మొత్తానికే కొడుకును అమ్మజూపారు. సత్య ధర్మ పరిపాలనాదీక్షతో ఆనాడు హరిశ్చంద్రుడు ఆలుబిడ్డల్ని అమ్ముకుంటే, నేడీ దంపతులు తాము చేసిన అప్పుల్ని తీర్చేందుకు స్వార్థంతో కన్నకొడుకునే అమ్మజూపారు. ఇదెక్కడి కలికాలమో?

కాని హద్దుమీరలేదు. ఆ విషయంలో ఇద్దరికి ఖచ్చితమైన కండిషన్ పెట్టుకున్నాము."

"ఎటువంటి పరిస్థితుల్లో హద్దు మీర కూడదని- అలాచేస్తే- మొదటి రాత్రి థ్రిల్ ఉండదని- ఆ హద్దు మాత్రం ఆ రోజు మాత్రమే అని చెప్పుకున్నాము."

"ఆ రోజు పిక్చర్‌కి వెళ్ళి వచ్చి- భోజనం చేస్తూ- నాన్నగారితో అన్నారు. మీ అమ్మాయికి ఇంకా ఏమేమి కావాలో అన్ని ఆలోచించుకుని లిస్ట్ వ్రాయమనండి. ఈసారి వచ్చేటప్పుడు బాకీ ఉంచకుండా మొత్తం కొనేస్తాను."

"నాకేం తెలుసు. నేనేం అడగను. మీతోటే అమ్మాయిని తీసుకువెళుతున్నారుగా. మీరే అడిగి తెలుసుకోండి" అన్నారు నాన్న. అమ్మ మా సంభాషణ నవ్వుతూ వింటూ- కావలసినవి వడ్డిస్తుంది.

"ఇంక కొద్దిరోజులే ఉంది. పెళ్ళికి- ఇంకా చేయవలసిన పనులు చాల ఉన్నాయి." అన్నారు నాన్నగారు. భోజనం పూర్తి అయ్యింది. ఆయన ఆ రోజు బెంగుళూరు వెళ్ళవలసి ఉంది. టైమ్ అయిపోతోందని- సూట్‌కేస్ తీసుకుని బయటపడ్డారు. నాన్నగారు స్టేషనుకి వస్తానంటే- వద్దని- నేనే కారు బయటకు తీసి డ్రైవ్ చేసాను. మేం స్టేషన్‌కి వెళ్ళేసరికి- ట్రైన్ సిద్దంగా ఉంది ప్లాట్‌ఫాం మీద. ఇద్దరం పరుగులు పెడుతూ- మెట్లు ఎక్కి అవతల ప్లాట్‌ఫాం మీదకు చేరుకునే సరికి ట్రైన్ మూవ్ అయ్యింది.

'మూవ్ అవుతున్న ట్రైన్‌ని కాచ్ చెయ్యాలని- ట్రైన్‌కి అనుకుని- ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్ ఎక్కబోతూ- నా వంకచూసారు. మా ఇద్దరి చూపులు కలుసుకోలేదు- ట్రైన్ వెళ్ళిపోతున్నట్లుగా ఆయనకి అనిపించిందేమో- రెయిలింగ్ పట్టుకుని- కంపార్ట్‌మెంటు మెట్టుమీద కాలుపెట్టటం చూసాను. ఆ తరువాత ట్రైన్ వెళ్లిపోయింది. పట్టాల మీద ఆయన రెండు కాళ్ళు- మాంసం ముద్దలు అయిపోయాయి. ఆయన బేలన్స్ తప్పి పడిపోయారు. ఆ తరువాత ఎలా ఇంటికి ఫోన్ చేసానో నాకు ఇప్పుడు గుర్తు లేదు. బ్రతికి ఉన్నా కూడా ప్రాణం లేని శవంలానే ఉండేదానిని-'

"ఆయనని హాస్పటల్‌లో అడ్మిట్ చేసారు. వెళుతున్నాం, వస్తున్నాం. పెళ్ళి ఇల్లు శ్మశానంలా ఉంది. శుభాకాంక్షలు చెప్పవలసిన ఆ ఇంట్లో - కండోలెన్స్‌లు ఎక్కువగా వినిపిస్తున్నాయి"

"ఎందరో ఎన్నెన్నో అంటున్నారు వింటున్నాం. బాగా డబ్బుగలవారు కాబట్టి ఆర్టిఫిషియల్ లెగ్స్ అమర్చవచ్చు" అంటూ ఏవేవో చెప్పుకుంటున్నారు.

"నేను బాగా స్లీపింగ్ పిల్స్ వేసుకోవటం అలవాటు చేసుకున్నాను. నా మెదడు మొద్దుబారిపోయినట్లు ఉండేది."

"ఒక అర్ధరాత్రి హాస్పటల్ నుంచి ఫోన్ వచ్చింది. నేనే ఆ ఫోన్‌ని అందుకున్నాను. స్లీపింగ్ పిల్స్ కూడ నా మీద పనిచేయటం లేదు. అందరూ అలసి నిద్రపోయి ఉన్నారు."

"ఫోన్‌లో డాక్టరు చెప్పిన విషయం విని కెవ్వున కేక వేసి పడిపోయాను. నాకు తెలివి వచ్చి చూసేసరికి అన్ని అయిపోయాయి కనీసం ఆయన శవాన్ని కూడా నన్ను చూడనీయలేదు."

"ఇంత బ్రతుకు చాల అందంగా గడిపి ఇక ముందు ఈ అవిటి బ్రతుకు బ్రతకటం చాల దుర్భరమని- దానికంటే చావే నయం" అని- పాయిజన్ తీసుకుని ఆత్మహత్య చేసుకున్నారు ఆయన పోస్ట్‌మార్టంలో తేలింది పాయిజన్ తీసుకున్నట్లుగా-

"ఇంక తరువాత కథ మామూలే. నేను ఇలా ఏ అనుభూతులు లేకుండా మిగిలిపోయాను. నేను మామూలు మనిషిగా అవటానికి చాలా సం.లు పట్టింది. కొడుకు మీద బెంగతో- ఆయన తల్లి తండ్రి కొడుకుని చేరుకున్నారు. నా మీద బెంగతో- నన్ను వదిలి మళ్ళీ రాలేనంత దూరంలోకి వెళ్ళిపోయారు నా తల్లీ తండ్రి."

"అటు ఆస్తి- ఇటు ఆస్తి నాకే దక్కింది. ఏం చేసుకోను ఆ డబ్బు- నాకు ఏ కోరికలు లేవు. అనుక్షణం ఆయన మాటలు, ముందు జీవితం గురించి ఎంతో ప్లాన్‌గా మాట్లాడి-

"చావా శివకోటి" సీరియల్

"డాక్టర్లొస్తున్నారు జాగ్రత్త"

త్వరలో ప్రారంభం!

ఎన్నో ఆలోచనలు చేసేవారు. అవి అన్ని ఏమయిపోయాయి."

"ఎప్పుడూ ఒక మాట అంటుం డేవారు. వికలాంగుల కోసం- అన్ని హంగులు ఏర్పరచి- ఒక స్కూల్, హాస్టలు పెట్టాలని ఉంది అనే వారు ఆయనకు ఆ ఆలోచన ఎందుకు కలి గిందో నాకు తెలియదు. కాని ఆయన బ్రతుకు మాత్రం కొన్నాళ్ళు అవిటిగానే గడిచింది. వికలాంగుల స్కూల్ పెట్ట కుండానే, బెడ్‌మీద అవిటిగా జీవించి, ఆ జీవితం దుర్భరమనిపించి ఆత్మహత్య చేసుకున్నారు."

"నేను సమస్తం అమ్మేసి- చాల పెద్ద స్కూల్, హాస్టలు కట్టించాను. వాళ్ళకి కావలసిన భోజన సదుపా యాలు, అన్ని వసతులు, ఆటవస్తువులు తయారుచేయటానికి కావలసిన సరం జామా, సబ్బులు తయారు చేయటం కవర్సు తయారుచేయటం, గ్రీటింగ్ కార్డ్స్ తయారుచేయటం, కుట్టుమి షన్లు- సమస్తం ఏర్పాటు చేసాను. నేను మాత్రం ఒక గదిలో చాలా సాదా సీదాగా గడుపుతున్నాను."

"ఆ స్కూల్‌కి టీచర్లు-ఆయాలు చాల మంది వికలాంగులే- ఎవరి పనులు వాళ్ళు చేసుకునేటట్లు ట్రైనింగ్ ఇవ్వ బడుతుంది. ఇన్ని విధాలుగా ఏర్పాట్లు చేసిన ఆ స్కూల్‌ని చూసి, ఎంతో మంది ఆశ్చర్యపోతున్నారు. ఈ విధంగా

"తుమ్‌కిత్నీ ఖూబ్‌సూరత్ హో"

నేను వ్యాపకం కల్పించుకుని- ఏ దిగులు లేనట్లుగా కనపడుతున్నాను" చెప్పింది అఖిల.

చాల బలవంతాన కన్నీళ్ళు బయ టకురాకుండా- రెప్పల చాటున బిగ పట్టింది. కనురెప్పలు తడితడిగా అయ్యాయి. నేల మీద చేతితో గీతలు గీయసాగింది. ఆమెని ఏ విధంగా ఓదా ర్చాలో తెలియలేదు. అఖిల చెపుతుండ గానే రెయినా వంట పూర్తిచేసింది.

"అయాం సారీ అఖిలా " బాధగా అన్నాడు కర్ణ. కళ్ళెత్తి అతడి వంక చూసింది. కళ్ళల్లో-ఇన్నాళ్ళు- గుండెలో దాచుకున్న బాధ స్పష్టంగా కనిపించింది కర్ణకి.

"రండి భోజనం చేద్దురుగాని" చెప్పింది రెయినా. "అన్నీ ఇక్కడికే తెచ్చిపెట్టు అందరం కలిసి తిందాం" అన్నాడు కర్ణ. అఖిల హెల్ప్ చేద్దామని లేవబోతుంటే వారించి- పిల్లలు తను కలిసి అన్నీ తెచ్చి పెట్టారు. ప్లేట్లల్లో రేయినా వడ్డిస్తుండగా-

ప్రథమ్ టేప్ రికార్డు ఆన్ చేసాడు.

"తుమ్ కితిని ఖూబ్ సూర త్‌హో....." అది కర్ణ వాయిస్.

ఆ సమయంలో ఆ పాట వినా లనిపించలేదు. "ప్రథమ్ వేరే పాట పెట్టు" అంది అఖిల.



"దూప్‌మే నికలా న కరో రూప్‌కిరాణీ గోరా రంగ్ కాలా నా పడ్ జాయే....."

"ప్లీజ్ ఇలాంటి పాటలు వద్దు నరేలే ప్రథమ్ విషాదగీతలు రెండు పాడు అంది."

"అసలే విషాదమయిన సంఘటనలు చెప్పావు. ఇంకా విషాదగీతాలు ఎందుకు అఖిలా?" అన్నాడు కర్ణ.

"నాకు అవే వినాలనిపిస్తుంది" చెప్పింది.

"ఇంక నుంచి ఆ పద్ధతి మార్చుకో. బీహాపీ. అన్ని మరచిపోయి క్రొత్తగా జీవించు మీకో తోడుగా మేము ఉన్నాము" చెప్పాడు కర్ణ.

"ఇప్పుడు పాతగా జీవిస్తున్నానా? నవ్వింది విషాదంగా.

"అలానే అనిపిస్తుంది. ఇప్పుడు గుర్తుకు వచ్చింది. ఇందాక మూవ్ అవుతున్న ట్రైన్ ఎందుకు ఎక్కలేకపో యావో. ఎందుకు భయపడ్డావో అర్థమ య్యింది" అన్నాడు.

"ఇంక ఆ సంగతి వదిలేయండి: మాస్కూల్ పెట్టి పది సం.లు ఎల్లుం డికి పూర్తి అవుతాయి. ఆ రోజు సెల బ్రేట్ చేస్తున్నాం. ముందుగా- ప్రథమ్ పాడాలి. ఆ తరువాత మీరు " చెప్పింది.

"స్టేజి మీద పాడటం మానేసా నుగా" అన్నాడు.

"పరవాలేదు. ఇది మా స్కూల్ గురించి- బయట ప్రోగ్రాం గురించికాదు" అంది.

"తప్పకుండా పాడతారు" చెప్పింది రెయినా- ఖాళీ ప్లేట్స్ లోపలికి తీసుకు వెళుతూ.

"ఖూబ్ సూరత్-"నెమ్మదిగా అన్నాడు కర్ణ.

"అందమైన రూపమేకాదు. అంద మైన మనసు కూడ ఉంది" మెచ్చు కుంటూ అన్నాడు.

"ఝూమ్‌తీ చలీ హావా ఫిర్ భులా గయా... కోయీ .....

భుజితి భుజితి ఆగ్‌కో ఫిర్ జలా గయా.......కోయీ"

ప్రథమ్ పాడుతున్నాడు. కళ్ళు మూసుకుని వినసాగింది అఖిల. ○